క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఏపీఏయూ కాలనీ, గడ్డిఅన్నారం, తిరుమల హిల్స్, వాణిజ్యవిహార్, నలంద కాలేజ్, భూలక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, ప్రగతినగర్, రెడ్‌క్రాస్ హాస్పిటల్, పీఅండ్‌టీ కాలనీ, శారదానగర్, సాహితీనగర్, శంకేశ్వరబజార్, సరూర్‌నగర్ కట్ట, పోచమ్మబస్తీ, కమలా హాస్పిటల్, నారాయణ కాలేజ్, ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జయానగర్, సైదాబాద్ 2ఆర్‌టీ, తిరుమల మెడికల్‌హాల్, వంశీ అపార్ట్స్, వెంగళరావ్ పీటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ వివరించారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ / వనస్థలిపురం రైతుబజార్‌లలో వివిధ కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమాటా (లోకల్) కిలో రూ. 13, (618 రకం) రూ. 13, వంకాయ 28, బెండ 50, పచ్చిమిర్చి 40, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 9, క్యారెట్ 23, దొండ 35, ఆలుగడ్డ 21, ఉల్లి 20, గోకర 40, దోస 23, సొరకాయ 11, పొట్లకాయ 15, అరటికాయ 10, చిక్కుడు 50, అర్వి 70, మునగ 85, చిలుకడ దుంప 26, బీట్‌రూట్ 15, కీర 28, బీన్స్ 40, క్యాప్సికమ్ 50 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

‘హలో బీసీ చలో ఢిల్లీ’ కరపత్రం అవిష్కరణ


కరపత్రాలను అవిష్కరిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఎల్‌బీనగర్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 7, 8వ తేదీలలో చేపట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చేతుల మీదుగా అవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నరేష్‌చారి, స్వప్నారెడ్డి, మీర్‌పేట కార్పొరేటర్ ముద్ద పవన్ తదితరులు పాల్గొన్నారు.

జోడో యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం


మలక్‌పేటలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న చెకొలేకర్ శ్రీనివాస్

మలక్‌పేట: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ చెకొలేకర్ శ్రీనివాస్ అన్నారు. భారత్ జోడోయాత్ర ముగింపు సందర్భంగా పార్టీ పిలుపు మేరకు ఆయన సోమవారం మలక్‌పేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందన్నారు. నాయకులు మహేష్, యాదిలాల్, ర్యాప్రకాశ్, భాస్కర్, శివ, రాజిరెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

చంపాపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా


పద్మానగర్‌కాలనీ ప్రజలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలో నెలకున్న సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పద్మానగర్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కాలనీ సంక్షేమ సంఘ భవనం, సీసీ రోడ్లు, మైత్రీపురం కాలనీ ప్రారంభంలో విస్తరణకు నోచుకోని భూగర్భ డ్రైనేజీ తదతర సమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ నాయకులు వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, రామకృష్ణ, సందీప్‌రెడ్డి, సుంకరి రమేష్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.


విజయపురి కాలనీ ఫేజ్1లో మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న గౌడ్


మన్సూరాబాద్ సహారాగేట్ వద్ద మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి


నాగోలు చౌరస్తా వద్ద దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

స్ఫూర్తిప్రదాత మహాత్మాగాంధీ

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. వాడవాడలా ఏర్పాటు చేసిన మహాత్ముని చిత్రపటాలు, కూడళ్లలోని గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిన్న, నేడు, రేపు ఎల్లవేళలా యువతకు గాంధీ స్ఫూర్తిప్రదాత అన్నారు. ఆయన ఆశయ సాధనతోనే సమాజం తద్వారా దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.
– ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్


ఆర్‌కేపురం వాసవి కాలనీలో కాంగ్రెస్ నేత దేప భాస్కర్‌రెడ్డి...


గడ్డిఅన్నారంలో బీఆర్‌ఎస్ నాయకులు


ఓల్డ్‌మలక్‌పేటలో కాంగ్రెస్ నాయకులు


కర్మన్‌ఘాట్‌లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి


సలీంనగర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్


సైదాబాద్‌లో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి

ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలి

మలక్‌పేట: యువత తాము ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ దాబాను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏరంగంలోనైనా నాణ్యత, శుచి, శుభ్రత పాటిస్తే ప్రజలు తప్పకుండా ఆదరిస్తారన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను, మాజీ కార్పొరేటర్లు తీగల సునరితారెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డిలను సన్మానించారు. బీజేపీ సీనియర్ నేత బొక్క మధుసూదన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నిర్వాహకులు జె.శ్రీనివాస్(ఎస్‌ఆర్‌బీ) గణేష్‌రామ్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

రోడ్ల మరమ్మతులను సత్వరమే పూర్తిచేయాలి

చైతన్యపురి: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంతర్గత రహదారుల మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కోదండరాంనగర్ కాలనీలో భారీ వాహనాలు తిరుగటం వల్ల గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనదారులకు ప్రమాదకరంగా మారటంతో ప్యాచ్ వర్కులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, కాలనీనేతలు పటేల్ రమణారెడ్డి, వంశీ, గిరీష్, శివ తదితరులు పాల్గొన్నారు.


మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే


నాగోలు చౌరస్తాలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి

నాగోలు: భారత్ జోడో యాత్ర దక్షిణాది నుంచి ఉత్తర భారతానికి సాగినా దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతుందని టీపీసీసీ డెలిగేట్, కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడ్ యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం నాగోలు చౌరస్తాలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర, కేంద్రాల్లో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, గజ్జి భాస్కర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ వివిధ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ, లింగాల కిషోర్, శశిధర్‌రెడ్డి, భద్రునాయక్, చందు నాయక్, సతీష్‌రెడ్డి, లాలయ్యగౌడ్, స్వామి, విటల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

నాగోలు: గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న 5వ నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌కు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణను సోమవారం నాగోలులోని తన క్యాంప్ కార్యాలయంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు. తెలంగాణ టూరిజం, అమాత్య స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 5వ తేదీ వరకు క్రీడలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. యంగ్ ప్రొడిజీ ఎం.ఎస్.ఆర్.గుప్తా, రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ లయన్ విజయరంగ, మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (సీఈఓ) ఒర్సు రమేష్, చైర్మన్ కె.జగజీవన్ రెడ్డి పాల్గొన్నారు.

పేద యువతి పెళ్లికి చేయూత...

సాయినగర్ కాలనీ చెందిన శారద-శంకర్ దంపతుల కుమార్తె ఇస్లావత్ రేఖ వివాహం కోసం ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేయూతనందించారు. మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను విరాళంగా అందజేశారు. నేతలు చందు నాయక్, జి.మహేదర్, సేవ్యా నాయక్, లయన్ విజయ రంగ పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

సమస్యల పరిష్కారానికి కృషి

హస్తినాపురం: డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. సోమవారం పద్మావతీనగర్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్‌వాక్ చేసి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సుజాతానాయక్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని డివిజన్‌లో సమస్యలను పరిష్కరించేందుకు మార్నింగ్‌వాక్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. కాలనీ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ బృందం కాలనీలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీరాములుగౌడ్, శంకరయ్య, సత్యనారాయణ, గోపాల్‌రెడ్డి, శశి తదితరులు పాల్గొన్నారు.

బొంత పురుగుల నివారణకు చర్యలు

మన్సూరాబాద్: సహారాస్టేట్స్‌కాలనీలోని లలితా నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని చెట్లకు పాకిన బొంతు పురుగుల నివారణకు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సోమవారం ఎంటమాలజీ సిబ్బందిచే రసాయనాలను డ్రోన్ సహాయంతో పిచికారీ చేయించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి గంగదాసు కృష్ణారెడ్డి, నేతలు ఆదినారాయణరెడ్డి, మింటు, శేఖర్, సుమన్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు నాంపల్లి రామేశ్వర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై మంటలు: వ్యక్తికి గాయాలు

రూ. 3 లక్షల మేర ఆస్తినష్టం

నాగోలు: సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించిన సంఘటనలో ఓ వ్యక్తి స్వలంగా గాయపడ్డాడు. ఇంట్లో సుమారు రూ. 3 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లింది. ఈ సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... మన్సూరాబాద్, శ్రీమహాలక్ష్మీ వాంబే కాలనీ బ్లక్‌నెం 40, జీ-2లో నిమ్మనగోటి ఆంజనేయులు(48) భార్య సావిత్రి, కుమారులు నవీన్, వినయ్‌కు నివాసముంటున్నాడు. ఉదయం గ్యాస్ సిలిండర్ ఖాళీ కావడంతో ఆంజనేయులు దాన్ని తీసి వేసి కొత్తది అమర్చాడు. స్టవ్‌ను వెలిగించగానే రెగ్యులేటర్ నుంచి ఒక్క సారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఇంటికి వ్యాపించాయి. అప్రమత్తమైన ఆంజనేయులు వెంటనే గ్యాస్ సిలిండర్‌ను బయటకు విసిరాడు. గోనె సంచులతో సిలిండర్ నుంచి వస్తున్న మంటలను ఆర్పివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంట్లోకి వ్యాపించిన మంటలతో రిఫ్రిజిరేటర్, బీరువా, డ్రస్సింగ్ టేబులతో పాటు ఇతర గృహోపకరణాలు ఆహుతయ్యాయి. ఆంజనేయులు తలపై గాయాలయ్యాయి. సుమారు రూ. 3 లక్షల మేర ఆస్తినష్టం జరిగి ఉంటుందని బాధితులు తెలిపారు. ఇంట్లో ఉన్న రూ. 12 వేలు, ఇతర సామగ్రి కాలిపోయిందని బాధితులు తెలిపారు. నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

11న సరూర్‌నగర్‌లో మెగా జాబ్‌మేళా

- జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


జాబ్ మేళా పోస్టర్‌ను అవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజిగూడ: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు మినిస్టర్ క్వార్టర్స్‌లో అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద జాబ్ మేళాను సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో టెక్నికల్, నాన్ టెక్నికల్, ఐటీ వంటి సుమారు 108 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఏడవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న 10 వేల మంది నిరుద్యోగులకు అవకాశాలు అభిస్తాయన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా అందుబాటులో ఉంటుందన్నారు. ఉద్యోగం వచ్చిన వారికి అదే రోజు సాయంత్రం అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సెట్విన్ ఎండీ వేణుగోపాల్‌రావు, రమాకాంత్, రామ్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై రాజీపడం

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల


నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి

మలక్‌పేట: నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సోమవారం మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితాఅజిత్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. సలీంనగర్-1, 2 కాలనీలోని పార్కులను సందర్శించారు. పొడైన నాలా, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా.. వాటి నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు రూపొందించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. పార్కులను అందంగా తీర్చిదిద్దుతామన్నారు. వీలైనంత తొందరగా పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. జీహెచ్‌ఎంసీ డీఈఈ ప్రదీప్, వాటర్ వర్క్స్ డీజీఎం శీలారాణి, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, ఎంఐఎం నేత కనుకుల రవీందర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, టీఆర్‌ఎస్, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అధికారం తథ్యం: దేప భాస్కర్‌రెడ్డి


ఆర్‌కేపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా పూర్తయిన నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడ్ యాత్ర విజయవంతం అయిందన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో జండా అవిష్కరించి అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో అల్కాపురి లోని మసీదులో హరిపురి కాలనీ చర్చిలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. పార్టీ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న రమేష్ నేత, బండి మధుసూదన్‌రావు, మహేశ్వరం నియోజకవర్గ యూత్ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, బొడ్డుపల్లి మహేందర్, శ్రీశైలం, నగేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే అసత్య ఆరోపణలు


మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్: డివిజన్ ప్రజలు తనను మరిపోతున్నారనే భయంతో తన ఉనికిని చాటుకోవడానికే మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తాను ప్రొటోకాల్‌ను ఉల్లంగించలేదని, ఎమ్మెల్యేకు సమయం లేనందునే అధికారులు తనతో శంకుస్థానలు చేయించారని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో తాము ఎమ్మెల్యేకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నామని, ఆయనతో ఎలాంటి విభేదాలు లేకుండా పని చేస్తుంటే తిరుమల్‌రెడ్డి ఓర్వలేక లేని సమస్యను లేవనెత్తుతున్నారని ఆరోపించారు. డివిజన్‌లో తిరుమల్‌రెడ్డి చేసిన డ్రామాలు కనిపెట్టిన ప్రజలు ఆయన డివిజన్‌లో తిరగకుండా ఓడించారని, డివిజన్‌లో తనను అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వలేదని... బీఆర్‌ఎస్ నాయకులకు దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవాలని ఆయన సవాల్ విసిరారు. నాయకులు బండారి భాస్కర్, ఎర్వెల్లి సత్యనారాయణ, గంగని శ్రీనివాస్, గోవిందాచారి, సీతారాంనాయక్, పారంద సాయి జాంజ్యానాయక్, శంకర్‌నాయక్, హరినాయక్, మొగలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ‘నాగార్జున’ వార్షికోత్సవం



ప్రతిభ కనబరచిన విద్యార్థులతో విద్యా సంస్థల చైర్మన్ విఠల్‌రెడ్డి తదితరులు

మన్సూరాబాద్: శ్రీరామాహిల్స్‌కాలనీలోని నాగార్జున మాంటిస్సోరీ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్ వార్షికోత్సవం సోమవారం ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యత విద్యాబోధనతోపాటు వ్యక్తిత్వం, వికాసం, భావ వ్యక్తీకరణ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గత ఏడాది 10జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ రజనీవిఠల్‌రెడ్డి, డైరెక్టర్ మోహన్‌గుప్తా, సీఈఓ శేషారావు, అకడమిక్ డీన్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ రేఖావెంకట్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాను మెరుగుపరుస్తాం


సైదాబాద్‌లో తాగునీటి సరఫరాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్: కాలనీలు, బస్తీలలో మెరుగైన తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సైదాబాద్‌లోని పూసల బస్తీ, మూడుగుళ్ల చౌరస్తా, కుర్మబస్తీ, సిల్వర్‌డ్రాప్స్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి తాగునీటి సరఫరాను పరిశీలించారు. పలుప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో చోటుచేసుకుంటున్న కలుషిత నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ అధికారులకు సూచించారు. సివరేజ్ పైప్‌లైన్‌లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పలుచోట్ల ధ్వంసమైన మ్యాన్‌హోల్ మూతల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. వాటర్ వర్క్స్ డీజీఎం శీలారాణి, మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఆశిష్, గోపి, లక్ష్మి, రాణి, రాము పాల్గొన్నారు.